# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# మెదక్

మంగళవారం 14 నవంబర్ 2023
TUESDAY, NOVEMBER 14, 2023

MEDAK

పేజీలు : 12
PAGES




కౌల్చారంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి పక్కన ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

## కేసీఆర్ బీమాతో..

సీఎం కేసీఆర్ పాలనలో బంగారు తెలంగాణ

# ఇంటింటికీ ధీమా

- పేదలకు భూములు పంచే ప్రభుత్వం మాది.. గుంజుకునే ప్రభుత్వం కాంగ్రెస్‌ది
- ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, నర్సాపూర్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి
- కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ కరెంట్ కష్టాలు
- రైతు రుణమాఫీని అడ్డుకున్నది కాంగ్రెస్
- ఇంటింటికీ నల్లా కలెక్షన్ ఇచ్చిన ఘనత కేసీఆర్‌దే
- ఎస్సీ, ఎస్టీ, బీసీల అసైన్డ్ భూములకు పట్టాలిచ్చి, పూర్తి హక్కులు కల్పిస్తాం
- తండాల్లో రూ.56 కోట్లతో సీసీ రోడ్లు నిర్మించాం
- నియోజకర్గంలో మంజీరా నదిలో 14 చెక్‌డ్యామ్‌లు నిర్మించిన ఘనత కేసీఆర్‌దే
- 24 గంటల కరెంట్ కావాలంటే కారు గుర్తుకు ఓటేయాలి
- ఆడబిడ్డగా ఆశీర్వదించండి: బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

12

తెలంగాణలో సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కండ్లలా చూస్తూ పరిపాలన సాగిస్తున్నారని, బీఆర్ఎస్ అధికారంలో వస్తే తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి ఇంటికీ కేసీఆర్ బీమా పథకాన్ని అమలు చేయనున్నట్లు నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి వాకిటి సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. చిలిపిచెడ్ మండలంలోని జగ్గంపేట, గంగారం, అజ్జమర్రి, బండపోతుగల్, ఫైజాబాద్, శీలాంపల్లి, గిరిజన తండా, కౌల్చారం మండలంలోని కిష్టాపూర్, రాంపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాంపూర్‌లో పెద్దమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించి నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కిష్టాపూర్‌లో సర్పంచ్ గోదావరి ఆధ్వర్యంలో మహిళలు బోనాలతో ఎదురేగి, పూలవర్షం కురిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మేనిఫెస్టోలో చెప్పిన హామీలన్నీ నెరవేరుస్తామని తెలిపారు.

*– కౌల్చారం/చిలిపిచెడ్, నవంబర్13*



కౌల్చారంలో బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి ఎన్నికల ప్రచారానికి హాజరైన జనం



గుండ్రెడ్డిపల్లిలో రోడ్‌షోలో ప్రసంగిస్తున్న ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

2

# హ్యాట్రిక్ సీఎం కేసీఆరే..

- మన ఓటుతో సీఎం కావడం మన అదృష్టం
- కులవృత్తులను కాపాడిన వ్యక్తి సీఎం కేసీఆర్
- అరవై ఏండ్ల పాలనలో కాంగ్రెస్, బీజేపీ చేసిందేమీలేదు
- రాష్ట్ర అటవీ శాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి

హ్యాట్రిక్ సీఎంగా కేసీఆరే ఎన్నికవుతారని, ఇది మన ఓటుతో మనం నిర్ణయించడం మన అదృష్టమని రాష్ట్ర అటవీ శాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మడుపు భూంరెడ్డి, తెలంగాణ ఫుడ్ మాజీ చైర్మన్ గంగుమల్ల ఎలక్షన్‌రెడ్డి అన్నారు. కోనాయపల్లి (పీబీ)లో నిర్వహించిన రోడ్‌షోలో వారు పాల్గొని, బీఆర్ఎస్ అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు వివరిస్తూ ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం మండలంలోని మల్కాపూర్, నర్సంపల్లి, వెంకటాయపల్లి, గుండ్రెడ్డిపల్లి, కిష్టాపూర్, యావాపూర్, ఇమాంపూర్, ఘనపూర్ గ్రామాల్లో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీ నాయకుల కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. అరవై ఏండ్లు పాలించిన కాంగ్రెస్, బీజేపీలు రాష్ట్రానికి చేసిందేమీలేదన్నారు. ముచ్చటగా మూడోసారి గెలిచి, హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ చరిత్ర సృష్టించబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు.

*– తూప్రాన్, నవంబర్ 13*

- చేగుంట మండలంలో మాజీ ఎమ్మెల్సీ ఫరూక్ హుస్సేన్,
- ప్రభాకర్‌రెడ్డి తనయుడు కొత్త పృథ్వీ ప్రచారం
- బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి గ్రామాల్లో పెద్ద ఎత్తున మద్దతు



గొల్లపల్లిలో మాట్లాడుతున్న కొత్త పృథ్వీరెడ్డి,పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్ హుస్సేన్

# పేదల సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం

**ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే అన్నివర్గాలకు న్యాయం**

పేదల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్‌హుస్సేన్, దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి తనయుడు కొత్త పృథ్వీరెడ్డి అన్నారు. చేగుంట మండలపరిధిలోని ఉల్లి తిమ్మాయిపల్లి, అనంతసాగర్, రాంపూర్, గొల్లపల్లి, గొల్లపల్లి గిరిజన తండాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లోని మహిళలు బతుకమ్మలు, బోనాలు, మంగళహారతులతో వారికి ఘన స్వాగతం పలికారు.

*– చేగుంట,నవంబర్13*

**మెదక్‌లో 18, నర్సాపూర్‌లో 16 దాఖలు**

# 34 నామినేషన్లు

- మెదక్‌లో ఒక నామినేషన్ తిరస్కరణ, 17 ఆమోదం
- నామినేషన్ స్క్రూటీని పరిశీలించిన జిల్లా ఎన్నికల పరిశీలకుడు

మెదక్, నవంబర్ 13 (నమస్తే తెలంగాణ): సాధారణ ఎన్నికలు 2023 మెదక్, నర్సాపూర్ శాసనసభ నియోజకవర్గాల్లో నామినేషన్ వేసిన అభ్యర్థుల వివరాలను జిల్లా ఎన్నికల అధికారి రాజర్షి షా వివరించారు. మెదక్ నియోజకవర్గంలో మొత్తం 18 నామినేషన్లు దాఖలయ్యాయని, అందులో ఒకటి తిరస్కరణకు గురైందని, మిగతా 17 నామినేషన్లు ఆమోదం పొందాయన్నారు. అఫిడవిట్ అసంపూర్తిగా ఉన్నందున ఒక నామినేషన్ తిరస్కరించబడిందని తెలిపారు. నర్సాపూర్‌లోని ఆర్వో కార్యాలయంలో నామినేషన్ల స్క్రూటీనిని జిల్లా ఎన్నికల పరిశీలకుడు పృథ్వీరాజ్ పరిశీలించారు. నర్సాపూర్ నియోజవర్గంలో మొత్తం 16 మంది నామినేషన్ వేశారు. అందులో 16 మంది అభ్యర్థులవి ఓకే అయ్యాయి.



నామినేషన్లను స్క్రూటినీ చేస్తున్న అధికారులు